నమస్తే తెలంగాణ
నిపుణ II Guide to Excellence
www.ntnews.com,
www.facebook.com/ntnipuna
పోటీ పరీక్షల ప్రత్యేకం
బుధవారం 4 అక్టోబర్ 2023

ఒక లక్షణాన్ని ఒకటి కంటే ఎక్కువ జన్యువులు నియంత్రించే అనువంశిక తను ఏమంటారు?

బహుజన్య అనువంశికత

ఏ క్రోమోజోమ్‌లపై ఉండే జన్యువుల ఆధారంగా మానవుల్లో లింగ నిర్ధారణ చేస్తారు?

లైంగిక క్రోమోజోమ్‌లు

తేనెటీగలు, చీమలు, కందిరీగల్లో దేని ఆధారంగా లింగ నిర్ధారణ జరుగుతుంది?

ఏక ద్వయ స్థితికత

# నేషనల్ మినరల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఎక్కడ ఉంది?

**28 సెప్టెంబర్ తరువాయి**

**గ్రూప్స్ ప్రత్యేకం — జాగ్రఫీ**

**76. దేశంలో ఏ రంగాలు అధిక మొత్తంలో విద్యుత్తును వినియోగించుకుంటున్నాయి?**
1) వ్యవసాయ రంగం
2) రైల్వే రంగం
3) పారిశ్రామిక రంగం
4) గృహ వినియోగం

**77. కింది వాటిలో హైదరాబాద్‌లో లేని పరిశ్రమ ఏది?**
1) ఎలక్ట్రానిక్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా
2) భారత్ హెవీ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్
3) ప్రాగాటూల్స్
4) ఏదీ కాదు

**78. కింది ఏ ప్రాంతంలో హిందూస్థాన్ ఏరోనాటికల్ లిమిటెడ్ సంస్థ విస్తరించి ఉంది?**
1) కాలామస్సేరి 2) కోరాపుట్
3) హరిద్వార్ 4) ఝాన్సీ

**79. 1956లో భారత్ హెవీ ఎలక్ట్రికల్ లిమిటెడ్ మొదటి సంస్థను ఎక్కడ ఏర్పాటు చేశారు?**
1) తిరుచిరాపల్లి–తమిళనాడు
2) బెంగుళూరు– కర్ణాటక
3) భోపాల్– మధ్యప్రదేశ్
4) హరిద్వార్– ఉత్తరప్రదేశ్

**80. ఏ నగరాన్ని ఎలక్ట్రానిక్ క్యాపిటల్ ఆఫ్ ఇండియా అని పిలుస్తారు?**
1) బెంగుళూరు 2) హైదరాబాద్
3) ముంబయి 4) చెన్నై

**81. దేశంలో మొదటి యాంటీబయాటిక్స్ పరిశ్రమ అయిన హిందుస్థాన్ యాంటీబయాటిక్స్ లిమిటెడ్‌ను ఎక్కడ ఏర్పాటు చేశారు?**
1) రిషికేష్– ఉత్తరాఖండ్
2) ముజఫర్‌పూర్– బిహార్
3) పింప్రీ– మహారాష్ట్ర
4) చెన్నై– తమిళనాడు

**82. మారుతీ కార్లను తయారు చేసే మారుతీ ఉద్యోగ్ లిమిటెడ్ ఎక్కడ ఉంది?**
1) ముంబయి 2) కోల్‌కతా
3) చెన్నై 4) గుడ్‌గావ్

**83. హ్యుందాయ్ మోటార్స్ ఇండియా లిమిటెడ్ ఎక్కడ ఉంది?**
1) చెన్నై 2) న్యూఢిల్లీ
3) అసన్‌సోల్ 4) జంషెడ్‌పూర్

**84. దేశంలో మొదటి ఎరువుల కర్మాగారాన్ని ఎక్కడ ఏర్పాటు చేశారు?**
1) సింద్రీ 2) నంగల్
3) పానిపట్ 4) భటిండా

**85. కింది ఏ ప్రాంతాల్లో ఎరువుల కర్మాగారాలు విస్తరించి ఉన్నాయి?**
1) సింధ్రీ, నంగల్, గోరఖ్‌పూర్
2) పానిపట్, ట్రాంబే, నామ్‌రూప్
3) రామగుండం, ఉద్యోగ్ మండల్, తాల్చేర్
4) పైవన్నీ

**86. దేశంలో మొదటి నౌకా నిర్మాణ కేంద్రమైన సింధియా నావిగేషన్ కంపెనీని ఏ సంవత్సరంలో ఏర్పాటు చేశారు?**
1) 1948 2) 1952
3) 1941 4) 1936

**87. ఫర్టిలైజర్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాను ఏ సంవత్సరంలో స్థాపించారు?**
1) 1974 2) 1953
3) 1961 4) 1982

**88. దేశంలో అతిపెద్ద నౌకా నిర్మాణ కేంద్రమైన హిందూస్థాన్ షిప్ యార్డ్ ఎక్కడ ఉంది?**
1) ముంబయి 2) విశాఖపట్నం
3) కోల్‌కతా 4) కొచ్చిన్

**89. 'గార్డెన్ రీచ్ షిప్‌యార్డ్' ఎక్కడ ఉంది ?**
1) కోల్‌కతా 2) ముంబయి
3) చెన్నై 4) గోవా

**90. 'రైల్ వీల్ అండ్ యాక్సిల్ ప్లాంట్' ను ఎక్కడ ఏర్పాటు చేశారు?**
1) చాప్రా–బిహార్
2) ఎలహంక– కర్ణాటక
3) పాటియాల– పంజాబ్
4) పెరంబూర్–తమిళనాడు

**91. పశ్చిమ్ బంగ రాష్ట్రంలోని చిత్తరంజన్ లోక్ మోటివ్ వర్క్స్‌లో ప్రస్తుతం ఎలాంటి రైలు ఇంజిన్‌లు తయారవుతున్నాయి?**
1) డీజిల్ ఇంజిన్‌లు
2) ఎలక్ట్రికల్ ఇంజిన్‌లు
3) ఆవిరి ఇంజిన్‌లు 4) పైవన్నీ

**92. డీజిల్ లోకోమోటివ్ వర్క్స్ ఉన్న ప్రాంతం ఏది?**
1) కపుర్తల–పంజాబ్
2) వారణాసి – ఉత్తరప్రదేశ్
3) పాటియాలా– పంజాబ్
4) ఎలహంక– కర్ణాటక

**93. రైల్వే పాసింజర్ కోచ్‌లు, త్రీటైర్ ఎ.సి కోచ్‌ల తయారీ కేంద్రం విస్తరించి ఉన్న ప్రాంతం ఏది?**
1) శ్రీ పెరంబూర్ 2) కపుర్తలా
3) రాయ్‌బరేలి 4) చాప్రా

**94. దేశంలో అతి పురాతన నూనె శుద్ధి కర్మాగారం ఏది?**
1) కొయాలి 2) అంకలేశ్వర్
3) హాల్దియా 4) దిగ్భయ్

**95. కింది ఏ రాష్ట్రంలో పెట్రో–కెమికల్ పరిశ్రమ అధికంగా అభివృద్ధి చెందింది?**
1) మహారాష్ట్ర 2) గుజరాత్
3) అస్సాం 4) ఆంధ్రప్రదేశ్

**96. దేశంలో ముడి చమురును శుద్ధి చేసే సామర్థ్యం అధికంగా ఉన్న నూనె శుద్ధి కర్మాగారం ఏది?**
1) మధుర నూనె శుద్ధి కర్మాగారం
2) విశాఖపట్నం నూనె శుద్ధి కర్మాగారం
3) కొయాలి నూనె శుద్ధి కర్మాగారం
4) కొచ్చిన్ నూనె శుద్ధి కర్మాగారం

**97. ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ ప్రధాన కార్యాలయం ఎక్కడ ఉంది?**
1) ముంబయి 2) చెన్నై
3) కొచ్చి 4) వడోదర


**98. నేషనల్ మినరల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఎక్కడ ఉంది?**
1) రాంచీ 2) జంషెడ్‌పూర్
3) హైదరాబాద్ 4) న్యూఢిల్లీ

**99. జతపరచండి.**

| జాబితా–1 తీరం | జాబితా–2 రాష్ట్రం |
|---|---|
| ఎ. సర్కార్ తీరం | 1. పశ్చిమ బెంగాల్ |
| బి. వంగ తీరం | 2. ఒడిశా |
| సి. కోరమాండల్ తీరం | 3. ఆంధ్రప్రదేశ్ |
| డి. ఉత్కళ తీరం | 4. తమిళనాడు |

1) ఎ–2, బి–3, సి–4, డి–1
2) ఎ–3, బి–2, సి–4, డి–1
3) ఎ–3, బి–1, సి–2 , డి–4
4) ఎ–3, బి–1 , సి–4, డి–2

**100. దివైర్ దేసూరి, పిప్లిఘాట్ తదితర కనుమలు ఏ పర్వత శ్రేణుల్లో ఉన్నాయి?**
1) పశ్చిమ కనుమలు
2) తూర్పు కనుమలు
3) ఆరావళి కనుమలు
4) వింధ్య, సాత్పూర పర్వతాలు



**101. సాధారణంగా మున్సిపాలిటీ సరఫరా చేసే నీరు, స్విమ్మింగ్‌పూల్ నీటిని క్రిమిరహితం చేయడానికి వాడే వాయువు?**
1. ఫ్లోరిన్ 2. క్లోరిన్
3. బ్రోమిన్ 4. అయోడిన్

**102. కింది వాటిలో సరికాని జత ఏది?**
1. ట్రై అయడో మీథేన్ (అయడోఫాం) – యాంటీ సెప్టిక్‌గా ఉపయోగపడుతుంది
2. ట్రైక్లోరో మీథేన్ (క్లోరోఫాం)– మత్తు మందు
3. ట్రై బ్రోమో ఈథైన్– గోడౌన్లలో కీటకనాశనిగా వాడతారు
4. వినైల్ క్లోరైడ్–రబ్బర్ తయారీ

**103. ఆమ్ల వర్షానికి కారణమయ్యే ప్రధానమైన ఆక్సైడ్‌లు ఏవి?**
ఎ) కార్బన్ ఆక్సైడ్‌లు
బి) సల్ఫర్ ఆక్సైడ్‌లు
సి) నైట్రోజన్ ఆక్సైడ్‌లు
1. బి, సి 2. ఎ, బి
3. ఎ, సి 4. పైవన్నీ

**104. శరీరంలో రక్తం గడ్డకట్టిన భాగాలను గుర్తించడానికి ఉపయోగపడే ఐసోటోప్ ఏది?**
1. సోడియం–23 2. సోడియం –24
3. కార్బన్ –14 4. అయోడిన్ – 131

**105. కింది వాటిలో ఉత్పతనం (ఘన స్థితి నుంచి ద్రవంగా మారకుండా నేరుగా వాయు స్థితి లోకి మారడం) చెందే గుణం లేని పదార్థం ఏది?**
1. టేబుల్ సాల్ట్
2. కర్పూరం( కాంఫర్)
3. డ్రై ఐస్ 4. అయోడిన్

**160. అలెగ్జాండర్ ఫ్లెమింగ్ 'పెన్సిలిన్' అనే సూక్ష్మజీవనాశనిని ఏ శిలీంధ్రం నుంచి సంగ్రహించాడు?**
1. పెన్సీలియం నొటేటమ్
2. పెన్సీలియం క్రైసోజీనం
3. పెన్సీలియం ఆల్టుకాన్
4. పెన్సీలియం

**107. కింది వాటిలో సరైన వాక్యాలేవి?**
ఎ) పుట్టగొడుగుల విత్తనాలను 'స్పాన్' అంటారు
బి) పుట్టగొడుగుల్లో ఫ్యాట్స్, కార్బోహైడ్రేట్స్ తక్కువగా ప్రొటీన్లు, మినరల్స్, విటమిన్‌లు అధికంగా ఉండటం వల్ల డయాబెటిస్ రోగులు తినవచ్చు
సి) 'అమనీటా' అనేది విషపూరిత పుట్టగొడుగు ప్రజాతి పేరు
1. ఎ, బి 2. బి, సి
3. ఎ, సి 4. ఎ, బి, సి

**108. మానవ శరీరంలోని ఏ అవయవం దెబ్బతినడం వల్ల 'ఎన్‌సెఫలైటిస్ ' వ్యాధి వస్తుంది?**
1. గుండె 2. మూత్రపిండాలు
3. మెదడు 4. కాలేయం

**109. వనస్పతితో కాకుండా, నూనెతో వంట చేసుకోవాలని చాలా మంది డాక్టర్లు సూచిస్తారు. ఎందుకు?**
1. నూనెలో సంతృప్త కొవ్వులుంటాయి
2. కొవ్వులో అసంతృప్త కొవ్వులుంటాయి
3. నూనెతో సులువుగా వంట చేసుకోవచ్చు
4. నూనె చాలా చవక

**110. జతపరచండి.**

| జాబితా –1 | జాబితా –2 |
|---|---|
| ఎ) లిథోఫైట్స్ | i) నీడలో పెరిగే మొక్కలు |
| బి) హాలోఫైట్స్ | ii) ఇసుకలో పెరిగే మొక్కలు |
| సి) ఆక్సిలోఫైట్స్ | iii) రాళ్లపై పెరిగే మొక్కలు |
| డి) సామోఫైట్స్ | iv) క్షారం/లవణ మొక్కలు |
| | v) ఆమ్ల మొక్కలు |

1) ఎ–i, బి–ii, సి –iii, డి–iv
2) ఎ–iii, బి–iv, సి –v , డి–ii
3) ఎ–v, బి–iv, సి –iii, డి–ii
4) ఎ–iii , బి–iv, సి –ii , డి–v

**112. వరి, జనుము పంటలను ఒకదాని తర్వాత మరొకటి పండించటం ద్వారా నేల సారవంతం అవుతుంది. దీనికి తోడ్పడే మూలకం ఏది?**
1. కాల్షియం 2. భాస్వరం
3. నత్రజని 4. పొటాషియం

**113. 'హైడ్రోపోనిక్స్' అంటే ఏమిటి?**
1. వాతావరణం, నీరు అవసరం లేకుండా మొక్కలు పెంచే పద్ధతి
2. తడిగాలిని పంపించి మొక్కలు పెంచే పద్ధతి
3. మృత్తిక అవసరం లేకుండా మొక్కలను పెంచే పద్ధతి
4. ఏదీకాదు

**114. జతపరచండి.**

| మొక్క భాగం | ఉపయోగపడే భాగం |
|---|---|
| i) శాఫ్రాన్ | ఎ) పరిచ్ఛదం |
| ii) లవంగాలు | బి) ఎండిన విప్పారని మొగ్గ |
| iii) క్వీన్ ఆఫ్ స్పైసెస్ | సి) కీలాగ్రం |
| iv) కాఫీ | డి) ఫలం |

1) i–సి, ii– బి , iii–ఎ , iv–డి
2) i–ఎ, ii– బి , iii–సి , iv–డి
3) i–సి, ii–బి , iii–డి , iv–ఎ
4) i–బి, ii–సి , iii–డి , iv–ఎ

**115. కణ విభజన అనేది జీవకణాల్లో సాధారణంగా జరిగే చర్య. ఒక భాగంలో నియంత్రణ లేకుండా జరిగే కణ విభజన దేనికి దారి తీస్తుంది?**
1. కొత్త అవయవాలు ఏర్పడటానికి
2. పిండం ఏర్పడేందుకు
3. జైగోట్ ఏర్పడటానికి
4. క్యాన్సర్

**116. బ్లూటూత్ కు, Wi-Fi కి మధ్య ఉన్న తేడా ఏమిటి?**
1. బ్లూ టూత్ 2,4 GH z రేడియో పౌనఃపున్యాన్ని ఉపయోగిస్తుంది . Wi–Fi 2.4 GHz నుంచి 5 GHz వరకు ఉపయోగిస్తుంది
2. బ్లూటూత్‌ను వైర్‌లెస్ లోకల్ ఏరియా నెట్‌వర్క్(W LAN) కు మాత్రమే ఉపయోగిస్తారు. Wi–Fi ను వైడ్ ఏరియా నెట్‌వర్క్(w wan) కు ఉపయోగిస్తారు
3. బ్లూటూత్ సాంకేతిక విధానాన్ని ఉపయోగిస్తూ రెండు సాధనాల మధ్య సమాచారాన్ని ప్రసారం చేసినప్పుడు, సాధనాలు పరస్పరం కనిపించే కక్ష్యలో ఉండాలి. అయితే Wi–Fi సాంకేతిక విజ్ఞానాన్ని ఉపయోగించినప్పుడు సాధనాలు, పరస్పరం కనిపించే రేఖలో ఉండవలసిన పనిలేదు
4. 1, 2 సరైనవి

**117. క్రయోజెనిక్ రాకెట్ ఇంజిన్‌లో వాడే ఇంధనాలు కింది వాటిలో ఏవి?**
1) LO × (–250°C) + $LH_2$ (–180°C)
2) LO × (200°C) + $LH_2$ (180°C)
3) LO × (250°C) + $LH_2$ (180°C)
4) LO × (–180°C) + $LH_2$ (–250°C)

**118. కింది వాటిలో విఫలమైన ఉపగ్రహం ఏది?**
1) GSAT–1 2) GSAT–2
3) GSAT–3 4) GSAT–4

**119. కింది వాటిలో సూపర్ కంప్యూటర్ విషయంలో సరైనది కానిది?**
1. సూపర్ కంప్యూటర్‌ను సీమోర్ క్రే అనే శాస్త్రవేత్త కనుగొన్నాడు
2. వీటి సామర్థ్యాన్ని ఫ్లాప్స్ అనే పదాల్లో తెలుపుతారు
3. వీటిలో ఒక మైక్రో ప్రాసెసర్ మాత్రమే ఉంటుంది
4. ఇవి పరిమాణంలో చాలా పెద్దగా ఉంటాయి

**120. కింది వాటిలో బెంగళూరులో లేనిది ఏది?**
1) Dept. of space
2) Antrix
3) Physical Research Laboratory
4) ISAC

**సమాధానాలు**

| | | | |
|---|---|---|---|
| 76) 3 | 77) 4 | 78) 2 | 79) 3 |
| 80) 1 | 81) 3 | 82) 4 | 83) 1 |
| 84) 1 | 85) 4 | 86) 3 | 87) 3 |
| 88) 2 | 89) 1 | 90) 2 | 91) 2 |
| 92) 2 | 93) 2 | 94) 4 | 95) 2 |
| 96) 3 | 97) 1 | 98) 3 | 99) 4 |
| 100) 3 | 101) 3 | 102) 1 | 103) 2 |
| 104) 1 | 105) 2 | 106) 2 | 107) 4 |
| 108) 2 | 109) 1 | 110) 2 | 111) 1 |
| 112) 3 | 113) 2 | 114) 3 | 115) 1 |
| 116) 4 | 117) 1 | 118) 3 | 119) 4 |
| 120) 3 | | | |

టాపర్స్ ఇన్‌స్టిట్యూట్,
దిల్‌సుఖ్‌నగర్, హైదరాబాద్
9652578639